ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
17-11-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 72 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB
జయభేరి

## మహాత్మా గాంధీ ప్రారంభించిన పత్రిక ఇది



■ హిందుస్తాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్ లో ప్రధాని మోదీ

ప్రతిష్ఠాత్మక జాతీయ దిన పత్రిక హిందుస్తాన్ టైమ్స్ నిర్వహిస్తున్న లీడర్ షిప్ సమ్మిట్ లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవ ప్రసంగం చేశారు. హిందుస్తాన్ టైమ్స్ పత్రిక 1924లో మహాత్మా గాంధీ చేతుల మీదుగా ప్రారంభ మైన విషయాన్ని ప్రధాని మోదీ గుర్తు చేశారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు.
జాతీయ స్థాయిలో విస్తృత ప్రజాదరణ పొందిన హిందుస్తాన్ టైమ్స్ దినపత్రిక నిర్వహిస్తున్న హిందుస్తాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్ లో శనివారం ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత పదేళ్లుగా తమ ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను ...మిగతాది 2 లో

సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 19న వరంగల్ జిల్లాలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించబోయే ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొననున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగరంలో పర్యటించనున్నారు.


# 19న ప్రజా విజయోత్సవ సభ



2 లో

జయభేరి, వరంగల్, నవంబర్ 16:
హనుమకొండ బాల సముద్రంలో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించనున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో.. ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించనున్నారు. అదే రోజు మహిళా స్వయం సహాయక సంఘాలు, జిల్లా సమైఖ్య సభ్యులు, గ్రామ సమైఖ్య సభ్యులకు వివిధ శాఖల వారీగా పలు రకాల ఆస్తులను పంపిణీ చేయనున్నారు. ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివిధ శాఖల అధికారులతో హైదరాబాద్‌లోని సచివాలయంలో రివ్యూ చేశారు. వరంగల్‌లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సూచనలు చేశారు. రూట్ మ్యాప్, వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సమీక్షించారు.ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ

## నటి కస్తూరి అరెస్ట్



2 లో

■ చెన్నై పోలీసులు కళ్లుగప్పి హైదరాబాద్‌లో ఆశ్రయం పొందుతూ దొరికిన నటి

జయభేరి, హైదరాబాద్ :
తెలుగు వారిపై చెన్నైలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నటి కస్తూరి శనివారం హైదరాబాద్‌లో అరెస్ట్ అయ్యారు. ఆమెపై చెన్నైలో పలు కేసులు నమోదవగా.. అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి హైదరాబాద్‌కి వచ్చి ఆశ్రయం పొందుతున్న ఆమెని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలిలో కస్తూరిని అరెస్ట్ చేసి చెన్నైకి తరలిస్తున్నారు.

## ఓవైసీకి పవన్ వార్నింగ్



జయభేరి, ముంబై:
మహారాష్ట్ర సంస్కృతి, మరాఠి భాషను రక్షించుకోవాలంటే మహాయుతి కూటమిని గెలిపించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా.. డేగ్లూర్ బహిరంగ సభకు పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.ప్రధాని మోదీ అధికారం చేపట్టిన తర్వాత.. జమ్ము కాశ్మీర్ లో శాంతి కనిపిస్తుందని, అద్భుత అయోధ్య నిర్మాణం సాధ్యమైందని, నలువైపుల నూతన రోడ్లు నిర్మాణమవుతున్నాయంటూ ప్రశంసించారు. మరోవైపు.. బీజేపీ హాయలోనే దేశంలోని రైతులు, పారిశ్రామిక వేత్తలకు అందుతున్న ప్రయోజనాల్ని ప్రస్తావించారు.తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మహాయుతి ...మిగతాది 2 లో

## ప్రతి రూపాయికి రెండున్నర రూపాయిలు

2 లో



## మా రాష్ట్రానికి పంపించండి

■ నదుల అనుసంధానానికి సహకరించండి - సీఎం చంద్రబాబు కీలక విజ్ఞప్తులు

జయభేరి, ఢిల్లీ:
ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశీ వ్యవహారాల మంత్రి జై శంకర్‌తో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. తొలిత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం చంద్రబాబు, విజయవాడ వరద సమయంలో నష్టపోయిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో సహా నష్టాన్ని పూడ్చేందుకు రాష్ట్ర జీఎస్టీపై ఒక శాతం సర్ ఛార్జ్ పెంచుకోవాడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే గోదావరిపెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్‌తో భేటీ అయిన సీఎం చంద్రబాబు, అమరావతిలో సింగపూర్ భాగస్వామ్యాన్ని పునరుద్ధించాలని, దానిపై దృష్టి పెట్టాలని కోరారు. అమెరికాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో దాని ప్రభావం దేశంపైన, దేశ ఆర్థిక వ్యవస్థపైన ఎలా ఉంటుందో, ఎటువంటి మార్పులు జరుగుతాయనే అంశాలపై చర్చించారు. దేశం చేపట్టే చర్యలపై ఆంధ్రప్రదేశ్ పాత్రపై కూడా చర్చించినట్లు చెప్పారు. అలాగే పెట్టుబడిదారులు ...మిగతాది 2 లో

## యూపీలో దారుణం

జయభేరి, లక్నో, నవంబర్ 16:
ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ ఆస్పత్రిలోని చిన్నారుల విభాగం ఐసీయూలో అగ్ని ప్రమాదం సంభవించడంతో 10 మంది చిన్నారులు సజీవదహనం అయ్యారు. శుక్రవారం రాత్రి దాదాపు 10:35 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. చిన్నారుల మృతిపై జిల్లా కలెక్టర్ అవినాష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చిన్నపిల్లల



2 లో



2 లో

## రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్3 పరీక్షలు

■ హాజరుకానున్న 5.36 లక్షల మంది అభ్యర్థులు

జయభేరి, ఖమ్మం :
తెలంగాణ వ్యాప్తంగా గ్రూప్3 పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే అధికారులు గ్రూప్3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రూప్3 పరీక్షలకు దాదాపు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాలలో 1375 పోస్టులు రేపు, ఎల్లుండి నియామక పరీక్ష జరగనుంది. ఆదివారం రెండు పేపర్లు, సోమవారం ఒక పేపర్ కు పరీక్ష నిర్వహించనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఖమ్మం జిల్లాలో పరీక్షా కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ పర్యవేక్షించారు. అలాగే భద్రాద్రి జిల్లాలో పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలను సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పేర్కొన్నారు. శనివారం అదనపు కలెక్టర్

▶▶ మొదటిపేజీ తరువాయి

## 19న ప్రజా విజయోత్సవ సభ

చర్యలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను దిగ్విజయం చేయాలని కోరారు. మహిళలు ఎక్కువ దూరం నడవకుండా పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని కొండా సురేఖ అధికారులకు సూచించారు.మహిళలు, చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విజువల్స్ ద్వారా అవగాహన కల్పించాలని.. వేం నరేందర్‌రెడ్డి సూచించారు. గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని స్పష్టం చేశారు. 19న వరంగల్‌లో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, ప్రజా పాలన విజయోత్సవ సభ గురించి ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. అధికారులంతా సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఏడాది కాలంలో తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిపారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులే నిదర్శమని స్పష్టం చేశారు

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది కాలంలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు, వివిధ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో చేపట్టనున్న "ప్రజాపాలన - ప్రజా విజయోత్సవ" కార్యక్రమాలపై డిప్యూటీ సీఎం భట్టితో పాటు పలువురు మంత్రులతో కలిసి సమీక్షించారు.ప్రజాపాలన విజయోత్సవాలకు సంబంధించి డిసెంబర్ 9 వరకు చేపట్టనున్న కార్యక్రమాలను అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ఏడాది కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందున వాటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. ఈ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మూడు ప్రాంతాలు వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తారు. మహిళల సాధికారత, రైతుల సంక్షేమం, యూత్ ఎంపవర్‌మెంట్‌కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిన నేపథ్యంలో వాటికి సంబంధించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతారు. నవంబర్ 19న వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ట్యాంక్‌బండ్, సెక్రటేరియట్, నెక్లెస్‌రోడ్ పరిసరాల్లో విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ. ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆహ్వానం ఉంటుంది. ఈ విజయోత్సవాల నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, కార్యక్రమాలపై శాఖలు, విభాగాల వారిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

## నటి కస్తూరి అరెస్ట్

నవంబరు 3న చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన నటి కస్తూరి.. తెలుగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. 300 ఏళ్ల కిందట రాజు గారి అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి తెలుగు వారు తమిళనాడుకి వచ్చారని.. వాళ్లు ఇప్పుడు తాము తమిళ వాళ్లమని చెప్పుకుంటున్నారంటూ కస్తూరి వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వేరేవాళ్ల భార్యపై మోజుపడొద్దని, బహుభార్యాతత్వం వద్దని బ్రాహ్మణులు చెప్తుంటే వారిని తమిళులు కాదని.. వారికి వ్యతిరేకంగా కొందరు ప్రచారం చేస్తున్నారంటూ కూడా కస్తూరి చెప్పుకొచ్చారు. తెలుగు వారిపై ఆమె చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగడంతో.. రోజుల వ్యవధిలోనే క్షమాపణలు చెప్పారు. అంతేకాదు తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకుంటున్నట్లు కూడా కస్తూరి చెప్పుకొచ్చారు. కానీ.. అప్పటికే ఆమెపై తమిళనాడులో పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. వరుసగా కేసులు నమోదు కావడంతో.. అరెస్ట్ భయంతో కస్తూరి పరారయ్యారు. కేసులు, అరెస్ట్ భయంతో నటి కస్తూరి ముందస్తు బెయిల్ కోసం మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించారు. అయితే.. ఆమె చేసిన వ్యాఖ్యల తీవ్రత కారణంగా బెయిల్ ఇచ్చేందుకు న్యాయమూర్తి అంగీకరించలేదు. దాంతో కస్తూరి అరెస్ట్ అనివార్యమైంది. హైదరాబాద్‌లో ఈ నటికి ఆశ్రయం ఇచ్చిన వారి వివరాల్ని చెప్పేందుకు చెన్నై పోలీసులు నిరాకరించినట్లు తెలుస్తోంది.

## మా రాష్ట్రానికి పంపించండి

వస్తే తమ రాష్ట్రానికి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దేశానికి ఏ ప్రతినిధి బృందం వచ్చిన ఆంధ్రప్రదేశ్‌కు మళ్లిస్తామని విదేశాంగ మంత్రి బదులిచ్చారు. విద్యార్థులకు, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇమ్మిగ్రేషన్ సమస్యను పరిష్కరించాలని కోరారు. అమెరికా వెళ్లే ఇండియా విద్యార్థులపై ప్రభావం ఎలా ఉంటుందో చర్చించారు. అనంతరం టీడీపీ ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణ ప్రసాద్‌తో కలిసి టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవ రాయులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటన విషయాలను వెల్లడించారు. జీఎస్‌టీ శాతం పెంపునకు కోరామని, అలాగే గోదావరిపెన్నా నదుల అనుసంధానానికి సాయం కోరినట్లు చెప్పారు. అందుకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. జీఎస్‌టీ తాత్కాలింక పెంచుతామని కోరామన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్3 పరీక్షలు

ఆది, సోమ వారాల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కోఆర్డినేటర్లు సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కోఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎలాంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని పక్కగా పరిశీలించి మాత్రమే లోపలికి అనుమతించాలని పేర్కొన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1230 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 530 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1230 వరకు గ్రూప్3 పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 830 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 130 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 930 గంటలకు, మధ్యాహ్నం 230 గంటలకు మూసివేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యా సంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయో మెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదన్నారు. నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని అన్నారు. ఆది, సోమవారాల్లో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) ఆధ్వర్యంలో జరుగనున్న గ్రూప్3 కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ స్పష్టం చేశారు.

# ప్రతి రూపాయికి రెండున్నర రూపాయిలు

**ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ప్రపంచంలోని సుప్రసిద్ధ అంతరిక్ష సంస్థల్లో ఒకటి. ఇస్రో స్పేస్ ఏజెన్సీలో పెట్టుబడి పెట్టిన డబ్బు సమాజానికి మేలు చేసిందా లేదా అనే అంశంపై భారత అంతరిక్ష సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనంలో ఆ సంస్థ ఖర్చు చేసే ప్రతి రూపాయికి రూ. 2.5 రాబడి వస్తుందని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. అంతరిక్షయానం చేసే దేశాల మధ్య ఆధిపత్యం కోసం పోటీ పడడం కంటే దేశానికి సేవ చేయడమే ఇస్రో లక్ష్యమని స్పష్టం చేశారు.**




"చంద్రునిపైకి వెళ్లడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. మేము నిధుల కోసం ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడలేం. మనం వ్యాపార అవకాశాలను సృష్టించుకోవాలి" అని ఆయన అన్నారు.కర్ణాటక ప్రభుత్వంలోని సాంఘిక సంక్షేమ శాఖ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఈ డైలాగ్ సెషన్‌ను నిర్వహించాయి. 'ఇస్రో లక్ష్యం దేశానికి సేవ చేయడమే తప్ప అంతరిక్ష రంగంలో ఆధిపత్య పోరులో చేరడం కాదు. ఇస్రోకు ఏది చేయాలన్నా స్వేచ్ఛ కావాలి. స్పేస్ టెక్నాలజీలో వ్యాపార అవకాశాల కోసం పర్యావరణ వ్యవస్థను రూపొందించడం ద్వారా స్వాతంత్ర్యం సాధించవచ్చని ఆయన అన్నారు. చంద్రునికి సంబంధించిన మిషన్లు చాలా ఖరీదైనవని ఇస్రో చైర్మన్ అన్నారు. అటువంటి పరిస్థితిలో, ఇస్రోకు నిధుల కోసం ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడలేమన్నారు.ఇస్రోలకు వ్యాపార అవకాశాలను కల్పించాలని సోమనాథ్ అన్నారు. మీరు దీన్ని కొనసాగించాలనుకుంటే, మీరు ఇస్రో ఉపయోగాన్ని నిరూపించుకోవాలి. లేకుంటే మనం ఏదైనా పని చేసినప్పుడు దానిని ఆపమని ప్రభుత్వం కోరుతుందన్నారు. దీనికి సంబంధించి ఇస్రో కేవలం స్పేస్ వర్క్ కంటే చాలా ఎక్కువ చేస్తుందన్నారు. ప్రస్తుతం మత్స్యకారులకు సలహాలు ఇస్తున్నామని చెప్పారు. మత్స్యకారులకు తమ చేపలు ఎక్కడ దొరుకుతాయో కూడా మేము సలహా ఇస్తున్నామన్నారు. దీంతో మత్స్యకారులు తమ పడవలకు అవసరమైన డీజిల్‌ను చాలా వరకు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. 2014 నుంచి 2024 మధ్య ఈ పదేళ్లలో అంతరిక్ష రంగం దేశ జీడీపీకి 60 బిలియన్ డాలర్లు సమకూర్చిందని నివేదిక వెల్లడించింది. ఈ రంగంలో వెచ్చించే ప్రతి డాలర్‌కు 2.54 డాలర్ల ఆదాయం వస్తోందని తెలిపింది. 2023 నాటికి భారత అంతరిక్ష రంగం ఆదాయం 6.3 బిలియన్ డాలర్లకు చేరి.. ప్రపంచంలో ఎనిమిదో అతిపెద్ద స్పేస్ ఎకానమిగా నిలిచింది.ఈ ఏడాదిలోని 96,000 ఉద్యోగాలతో సహా 4.7 మిలియన్ ఉద్యోగాలను సృష్టించింది. 2024 నాటికి భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ. 6,700 కోట్లు (8.4 బిలియన్ డాలర్లు), గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ఇది 2%3% వాటా. ఇది

> ***2014 నుంచి 2024 మధ్య ఈ పదేళ్లలో అంతరిక్ష రంగం దేశ జీడీపీకి 60 బిలియన్ డాలర్లు సమకూర్చిందని నివేదిక వెల్లడించింది. ఈ రంగంలో వెచ్చించే ప్రతి డాలర్‌కు 2.54 డాలర్ల ఆదాయం వస్తోందని తెలిపింది. 2023 నాటికి భారత అంతరిక్ష రంగం ఆదాయం 6.3 బిలియన్ డాలర్లకు చేరి.. ప్రపంచంలో ఎనిమిదో అతి పెద్ద స్పేస్ ఎకానమిగా నిలిచింది. ఈ ఏడాదిలోని 96,000 ఉద్యోగాలతో సహా 4.7 మిలియన్ ఉద్యోగాలను సృష్టించింది. 2024 నాటికి భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ. 6,700 కోట్లు (8.4 బిలియన్ డాలర్లు), గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ఇది 2%3% వాటా. ఇది 2025 నాటికి 6% వృద్ధి సాధించి 13 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. వచ్చే దశాబ్దం నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10% వాటాను స్వాధీనం చేసుకోవాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.***

2025 నాటికి 6% వృద్ధి సాధించి 13 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. వచ్చే దశాబ్దం నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10% వాటాను స్వాధీనం చేసుకోవాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.ఇస్రో ఏర్పడినప్పటి నుంచి గత 55 ఏళ్లలో ఇప్పటి వరకు పెట్టిన మొత్తం పెట్టుబడి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ఒక్క సంవత్సరం బడ్జెట్ కంటే తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా... నాసా ప్రస్తుత వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇది అంతరిక్షంపై భారత్ చేస్తున్న వ్యయం కంటే దాదాపు 15.5 రెట్లు అధికం. భారతదేశంలో ప్రస్తుతం 400 ప్రైవేట్ స్పేస్ కంపెనీలు ఉన్నాయి. 2020లో ఇది కేవలం 54 మాత్రమేఇస్రో అంచాన ప్రకారం గతేడాది డిసెంబరు 31 వరకు ప్రయివేట్, విద్యా సంస్థలకు చెందిన వాటితో కలిసి 127 ఉపగ్రహాలను నింగిలోకి పంపిది. అలాగే, 97 రాకెట్లను ప్రయోగించి, 432 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చింది. నివేదిక ప్రకారం.. ఇస్రో ఉపగ్రహ ఆధారిత వాతావరణ అంచనాల ద్వారా రోజూ 8 లక్షల మత్స్యకారులు, 140 కోట్ల మంది భారతీయులు ప్రయోజనం పొందుతున్నారు. 25 సెంటీమీటర్ల రిజల్యూషన్‌తో భారత్‌కు చెందిన గూఢచారి ఉపగ్రహాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవి.ఇతర గ్రహాలపై అన్వేషణ, పరిశోధనల్లోనూ భారత్ ముందుంది. చంద్రుడి, అంగారకుడి కక్ష్యలకు తొలి ప్రయత్నాల్లోనే గుర్తించి భారత్ చరిత్ర సృష్టించింది. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన ఇస్రో.. ప్రస్తుతం ఆదిత్య L1 ఉపగ్రహం ద్వారా సూర్యుని 24x7 అధ్యయనం చేస్తోంది.భారతదేశ అంతరిక్ష కార్యక్రమం యొక్క ప్రయోజనాలను అంచనా వేసే యూరోపియన్ స్పేస్ కన్సల్టెన్సీ నోవా స్పేస్ సహకారంతో ఇస్రో రూపొందించిన భారతీయ అంతరిక్ష కార్యక్రమాన్ని సోషియోఎకనామిక్ ఇంపాక్ట్ అనాలిసిస్‌ను సోమనాథ్ ప్రస్తావించారు.

అయితే, డాలర్ల పరంగా అంతరిక్ష రంగం పొందుతున్న రాబడుల గురించి నివేదిక పేర్కొంది. భారత్ ఇటీవల అంతరిక్ష ప్రయోగాల కోసం రూ. 22.7 వేల కోట్ల బడ్జెట్‌తో భారీ ప్రణాళికను ప్రకటించింది. దీనిలో చంద్రుడిపై జరిగే ప్రయోగంలో తదుపరి దశ, శుక్రుడి అధ్యయనానికి ఆర్బిటర్‌ను పంపడం, భారతీయ అంతరిక్ష కేంద్రం మొదటి భాగాన్ని నిర్మించడం, ఉపగ్రహాలను ప్రయోగించడానికి పునర్వినియోగ రాకెట్‌ను అభివృద్ధి చేయడం వంటివి ఉన్నాయి.అంతరిక్ష ప్రాజెక్టుల కోసం ఒక్కసారి భారత్ కేటాయించిన అతి పెద్ద బడ్జెట్ ఇదే. కానీ, ఈ మిషన్లను పరిశీలిస్తే బడ్జెట్ చాలా తక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇవన్నీ జరిగితే ఇతర దేశాలతో పోల్చినప్పుడు మరోసారి తక్కువ బడ్జెట్‌లో అద్భుతమైన ఫలితాలను సాధించిన భారతీయ స్పేస్ ప్రోగ్రామ్‌గా ఇది నిలుస్తుంది.అంతరిక్ష యాత్రలను భారత్ తక్కువ ఖర్చుతో నిర్వహిస్తుండటంపై ప్రపంచవ్యాప్తంగా నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) మంగళ్‌యాన్ ప్రాజెక్టును కేవలం రూ. 622 కోట్ల ఖర్చుతో చేయగలిగింది.గత సంవత్సరం చంద్రయాన్3 కోసం దాదాపు రూ. 630 కోట్లు ఖర్చు చేసింది. అప్పట్లో గ్రావిటీ అనే హాలీవుడ్ సినిమాకు ఇంతకన్నా ఎక్కువ బడ్జెట్ (రూ. 841 కోట్లు) పెట్టినట్లు ప్రచారం జరిగింది.నాసా తయారు చేసిన మావెన్ ఆర్బిటర్ ఖరీదు సుమారు రూ. 4,800 కోట్లు. చంద్రయాన్3 సక్సెస్‌ఫుల్ ల్యాండింగ్‌కు ముందు, క్రాష్ అయిన రష్యా లూనా25 మిషన్ ఖర్చు దాదాపు రూ. 1,118 కోట్లు.భారత్ చాలా తక్కువ ఖర్చుతోనే ఎంతో విలువైన వర్క్ చేస్తోందని శాస్త్రవేత్తలు అంటున్నారు. చంద్రునిపై నీటి జాడల కోసం చంద్రయాన్1 చేపట్టగా, అంగారకుడి వాతావరణంలో మీథేన్‌ను మంగళ్‌యాన్ అధ్యయనం చేసింది. ఇక చంద్రయాన్3 పంపిన చిత్రాలను, డేటాను అంతరిక్ష పరిశోధకులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

## యూపీలో దారుణం

విభాగంలో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటల్ని గమనించిపేషెంట్లు, వారి బంధువులు భయాందోళనలకు గురై పరుగులు తీయడంతో తొక్కిసలాటకు దారితీసింది. మరోవైపు ఐసీయూ మొత్తం పొగతో నిండుకోవడంతో అక్కడి డాక్టర్లు, సిబ్బంది కిటికీ అద్దాలు బద్దలుకొట్టి శిశువులు, చిన్నారులు బయటకు తరలించారు. 35 నుంచి 40 మంది వరకు చిన్నారులను రక్షించారు. కానీ మరో 10 మంది శిశువులు ఈ దుర్ఘటనలో సజీవదహనం కావడం దేశవ్యాప్తంగా అందర్నీ కలచివేస్తోంది.ఝాన్సీలోని మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చిన్నారుల మృతి ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాచక చర్యలు వేగవంతం చేసి మరిన్ని మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం యోగి ఆదేశించారు. మెరుగైన చికిత్స అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మహారాణి లక్ష్మీభాయి మెడికల్ కాలేజీలో అగ్నిప్రమాదం సంభవించినట్లు తెలియగానే యూపీ డిప్యూటీ సీఎం బ్రజేష్ పాఠక్ అక్కడికి చేరుకున్నారు. ఘటన ఎలా జరిగింది, ఎంత మంది చిన్నారులు చనిపోయారు.. ప్రస్తుత పరిస్థితి ఏంటని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అగ్నిప్రమాదం సంభవించినట్లు సమాచారం అందుకున్న వెంటనే ఆరు ఫైరింజన్లతో సిబ్బంది మెడికల్ కాలేజీ వద్దకు చేరుకున్నాయి. కొన్ని గంటలపాటు శ్రమించి సిబ్బంది మంటల్ని ఆర్పివేశారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పది మంది శిశువులు ప్రాణాలు కోల్పోయారు. బిడ్డల్ని కోల్పోయిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు రోదనతో ఆస్పత్రి వద్ద దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి.

## ఓవైసీకి పవన్ వార్నింగ్

కూటమి తరఫున పవన్ కళ్యాణ్ ప్రచారం నిర్వహించారు. సభకు హాజరైన శ్రేణుల్లో ఉత్సాహం నింపిన పవన్.. చాలా వరకు హిందీ, మరాఠాలో ప్రసంగించారు. అక్కడి ప్రజలకు రాష్ట్రంలో మహాయుతి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు.సనాతన ధర్మ కోసం బలంగా పోరాడాలని పిలుపునిచ్చిన పవన్ కళ్యాణ్.. ఛత్రపతి శివాజీ మహారాజ్ కారణంగానే ఇక్కడి దేవాలయాలు భద్రంగా ఉన్నాయన్నారు. శివసేనా వ్యవస్థాపకులు బాలాసాహెబ్ ఠాక్రే.. దేశాన్ని రక్షించేందుకు, బలమైన దేశ నిర్మాణానికి కృషిచేశారని పొగడ్తలు కురిపించారు. మనమంతా విడిపోయి బలహీన పడిపోదామా.? కలిసి అభివృద్ధి వైపు అడుగులు వేద్దామా అని ప్రశ్నించారు. ఇక్కడ ఏ ప్రాంతాల వారున్నా.. వారందరిలో సనాతన ధర్మమే నినదిస్తుందని అన్నారు. మహారాష్ట్ర లక్షకోట్ల ఆర్థిక వ్యవస్థ కోసం మహాయుతి కూటమి ప్రయత్నిస్తోందన్న పవన్ కళ్యాణ్.. అందుకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడేటప్పుడు.. ప్రజలంతా సినిమాల కోసం నినాదాలు చేయగా.. సున్నితంగా ఆ విషయాన్ని ఎన్నికల వైపు మరల్చారు. సినిమాల్లో పోరాటాలు చేయడం, గొడవలు పడడం చాలా సులువని.. కానీ నిజ జీవితంలో ధర్మం కోసం గొడవపడడం చాలా కష్టమన్నారు. ఏ హిందువు గుండెల్లో రామ నామం లేకుండా ఎలా ఉంటుందన్నారు. అందుకే.. ప్రతీ ఒక్కరిలో రామనామాన్ని జపిస్తూ, ధర్మం వైపు నిలబడాలని అభ్యర్థించారు.సామాన్యుడు అనుకుంటే.. అందరూ సామాన్యులే అని కానీ.. బలమైన సంకల్పం ఉంటే అందరూ అసమాన్యులే అని అన్నారు. మన దేశం కోసం, మన ధర్మం కోసం నిలబడాలంటూ కార్యకర్తక దిశానిర్దేశం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం, మరాఠి సంస్కృతి కోసం, మరాఠి భాష కోసం ప్రజలంతా మహాయుతి కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో పాల్గొని.. 15 నిముషాలు పోలీసు పక్కకు తప్పుకుంటే హిందువుల అంతు చూస్తామంటూ ఓవైసీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందించారు. ఎవడో.. హైదరాబాద్ నుంచి వచ్చి 15 నిముషాలు చాలు అనే వాళ్లకు బలమైన సమాధానం చెప్పాలంటూ పిలుపునిచ్చారు. ఇది ఛత్రపతి శివాజీ నేల అని.. అలాంటి బెదిరింపులకు భయపడమంటూ హెచ్చరించారు. మీరు తల్వారులు పట్టుకొస్తే.. మేం చేతులు కట్టుకుని కూర్చొంటామా అంటూ ప్రశ్నించారు. ఓసారి మత ప్రాతిపాదికన ఈ దేశం విడిపోయిందని గుర్తు చేసిన పవన్ కళ్యాణ్.. మేం చేతకాని వాళ్లం కాదు అని హెచ్చరించారు. సాధ్యమైనంత శాంతంగా ఉంటాం, బరిస్తాం, కానీ.. హద్దులు దాటితే మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గాంధీ ప్రారంభించిన పత్రిక

ప్రధాని మోదీ వివరించారు. 22వ హిందుస్తాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్ (HTLS 2024) లో ప్రారంభోపన్యాసం చేసిన మోడీ హిందుస్థాన్ టైమ్స్ శతాబ్ది ఉత్సవాలను కొనియాడారు. ఈ వార్తాపత్రికను 1924లో మహాత్మా గాంధీ ప్రారంభించారని గుర్తుచేశారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్నిపురస్కరించుకుని స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలన్న తన దార్శనికత, రోడ్ మ్యాప్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వివరించారు.ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం, సామాన్య పౌరుడి విశ్వాసం, సామాజిక మనస్తత్వంలో మార్పు ఆ ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తమ ఎన్డీఏ ప్రభుత్వం ఒక వైపు అభివృద్ధి, మరో వైపు ప్రజా సంక్షేమం లక్ష్యంగా పాలన సాగిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలను విడిచిపెట్టడంలో, పాలనపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడంలో, పరిపాలనకు ఉన్నత లక్ష్యాన్ని ఇవ్వడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ను నిలపాలన్నది తన స్వప్నమని ప్రధాని తెలిపారు. "ఉపాధి కోసం పెట్టుబడులు పెట్టడం, అభివృద్ధి గౌరవప్రదంగా ఉండటం, ప్రజల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం, ప్రజల కోసం పెద్ద మొత్తంలో పొదుపు చేయడం అనేవి తమ ప్రభుత్వ మంత్రాలు" అని ప్రధాని వివరించారు. భారతీయులు తమ సామాజిక మనస్తత్వాన్ని మార్చుకోవాలని, ప్రపంచ స్థాయి ప్రమాణాలను తప్ప మరేదీ అంగీకరించవద్దని ఆయన కోరారు. "మేం సుదీర్ఘ ప్రయాణం చేశాం. స్వాతంత్రోద్యమం నుంచి స్వాతంత్ర్యానంతర భారతావని ఆకాంక్షల వరకు ఇదొక అసాధారణమైన, అద్భుతమైన ప్రయాణం... భారతదేశానికి మార్గాన్ని చూపించిన వ్యక్తులు సాధారణ పౌరుడు, అతడి సామర్థ్యం, తెలివితేటలు" అని మోదీ అన్నారు. "21వ శతాబ్దం భారత శతాబ్దమే అవుతుందనే ఆలోచన, ఆకాంక్ష ఉంది. కానీ ఇది జరగాలంటే మనం మరింత కృషిచేయాలి. మరింత వేగంగా పనిచేయాలి" అన్నారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో తమ ప్రభుత్వం చేసిన కృషిని, సాధారణ పౌరుల సామర్థ్యాన్ని, నమ్మకాన్ని, వారి రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని ఎలా పెంచిందో వివరించడానికి మోదీ పలు ఉదాహరణలు ఇచ్చారు. ఒకప్పుడు మంచి ఎకనామిక్స్ అంటే చెడు రాజకీయాలు అని నిపుణులు చెప్పారని, అది ప్రభుత్వాల అసమర్థతను, వారి ఓటు బ్యాంకు రాజకీయాలను కప్పిపుచ్చడానికి దోహదపడిందని ఆయన అన్నారు. "ఇది అసమతుల్యతను, అసమానతలను సృష్టించింది. అభివృద్ధి కేవలం బోర్డులపైనే ఉంది తప్ప క్షేత్రస్థాయిలో కనిపించలేదు. ఈ నమూనా ప్రభుత్వంపై పౌరుల నమ్మకాన్ని విచ్ఛిన్నం చేసింది. ఆ నమ్మకాన్ని తిరిగి తీసుకొచ్చి పాలనకు బాటలు వేశాం" అని మోదీ చెప్పారు. ప్రారంభ నాగరికతలకు, ఆధునిక అభివృద్ధి చెందిన దేశాలకు మధ్య ఉన్న ఉమ్మడి బంధం రిస్క్ తీసుకునే సంస్కృతి ఉనికి అని ఆయన అన్నారు. ఆగ్నేయాసియా నుంచి అరబ్ ప్రపంచం, రోమ్ వరకు వ్యాపార ప్రయోజనాలు విస్తరించి ఉన్నాయని, పురాతన భారతదేశం ప్రపంచ వాణిజ్యానికి హాట్ స్పాట్ అని ఆయన గుర్తు చేశారు. 'స్వాతంత్ర్యానంతరం రిస్క్ తీసుకునే ఈ సంస్కృతిని పెంపొందించుకోవాల్సి వచ్చింది. గత దశాబ్దంలో మాత్రమే రిస్క్ తీసుకోవడానికి కొత్తశక్తి వచ్చింది' అని తెలిపారు. తమ పాలనలో స్టార్టప్ ల సంఖ్య 1,25,000 లకు పెరిగిందని, చిన్న పట్టణాల్లోని యువతీ యువకులు కూడా సొంత ఉపాధి మార్గాలతో దేశానికి కీర్తి తెస్తున్నారని, స్వయం సహాయక బృందాలు 100 మిలియన్ల పతి దీదీలకు భరోసా ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు. "ఒక గ్రామానికి చెందిన ఓ మహిళ ట్రాక్టర్ కొని కుటుంబం మొత్తానికి ఆదాయం సమకూరుస్తోంది. ఆమె రిస్క్ తీసుకుంది. పేద, మధ్యతరగతి ప్రజలు రిస్క్ తీసుకుంటే మార్పు కనిపిస్తుందని ఆమె నిరూపించారు" అని మోదీ కొనియాడారు. మొదటిది మరుగుదొడ్ల నిర్మాణం, ఇది ప్రజలకు భద్రత మరియు గౌరవాన్ని అందించడమే కాకుండా అదనపు ఉద్యోగాల కల్పన ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలను పెంచిందని ఆయన అన్నారు.

# కుటుంబ సర్వే ఫారాలను మండల కార్యాలయాల్లో భద్రపరచాలి

- మేడ్చల్ మండలంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన : కలెక్టర్

**జయభేరి, నవంబర్ 16:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతిరోజు ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను ట్రంకు పెట్టెలలో పెట్టి గ్రామ పంచాయతీ లేదా మండల కార్యాలయాలలో భద్రపరచాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. అదేవిధంగా ప్రొఫార్మల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన ఎంపిడిఓలను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం, పూడురులలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రతీ రోజు ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను ఎన్యుమరేటర్ల వారిగా ట్రంకు పెట్టెలలో పెట్టి గ్రామపంచాయతీ లేదా మండల కార్యాలయాలలో భద్రపరచాలని అన్నారు. ప్రొఫార్మల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఎన్యుమరేటర్ల నమోదు ప్రక్రియ పూర్తైన వెంటనే ఆపరేటర్ల ద్వారా కంప్యూటర్లలో అప్ లోడ్ చేయించాలని ఎంపిడిఓలకు సూచించారు.



ఎన్యుమరేటర్లు దగ్గరుండి ఆపరేటర్ల ద్వారా తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ఆప్ లోడ్ చేయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రొఫార్మాల నమోదులో ఏలాంటి తప్పులు జరుగకుండా చూసుకోవాలని, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తప్పకుండా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చెల్ తహాసీల్దారు శైలజ, ఎంపిడిఓ, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.




## సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తే విలేకరి

- గన్ను కన్న పెన్ను గొప్పదని తెలిపే అవాల అద్భుత చిత్రం
- విలేకరులకు అంకితం ఇచ్చిన రామకోటి రామరాజు

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 16 :**

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గన్ను కన్న పెన్ను గొప్పదని అరచేతిలో కలం, మైకు పట్టుకునే చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి నిప్పులాంటి నిజాన్ని ప్రపంచానికి తెలియజేసే విలేకరులందరికి ఈ చిత్రం అంకితం ఇచ్చానన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి, చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే వారే పాత్రికేయులన్నారు. నిజాన్ని నిర్భయంగా నిశ్వార్థంగా తమ గళంతో తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూన్న మహా నీయులు పాత్రికేయులన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలి ఐక్యతా చూపాలి

- రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 16 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పక్కన ఒక వ్యవసాయ క్షేత్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం, రాష్ట్ర నూతన కార్యవర్గం సభ్యుల నియామకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పద్మశాలి సంఘం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజకుమార్ ను గజమాలతో సత్కరించి అభిందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ సెక్రెటరీ ఐఏఎస్ నరహరి, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ కార్యవర్గ సభ్యులు స్వర్గం రాజేశం, విశ్వప్రసాద్ శంకరయ్య, నరేంద్ర, దుర్గా ప్రసాద్,మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఐక్యతతోనే మన హక్కులు సాధించుకోవడం జరుగుతుందని, మార్కండేయ స్వామి అనుగ్రహంతో పద్మశాలి సమాజం అందరూ బాగుండాలని కోరుకుంటూ ఇంత చక్కని కార్యక్రమం నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలి సమాజం ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విధంగా సాయ శక్తుల కృషి చేయాలని ఎక్కడైతే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలి సంఘం తరపున పోటీ చేసే వారికి రాష్ట్ర పద్మశాలి సంఘం సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉన్న పద్మశాలి సంఘం ప్రముఖులు, పద్మశాలి సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాలిలో దీపం పెట్టి దేవుణ్ణి మొక్కినట్టు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం పాలన

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 16 :**

గాలిలో దీపం పెట్టి దేవుణ్ణి మొక్కినట్టు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అని కొల్గురు మాజీ ఎంపీటీసీ జ్యోతిస్వామి అన్నారు. గజ్వేల్ లో మీడియా సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం గడిచిన పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చిందని బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కి నిరసనలు చేస్తున్నారని తెలిపారు.ఆ ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అని తెలిపారు.కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చారని అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చారని కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయని వాపోయారు. ప్రజలు నమ్మితే నట్టేట ముంచారని కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతు బంధు ఆపలేదు మంత్రుల, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ రైతులకు రైతుబంధు ఇచ్చిండని గుర్తు చేశారు.ఇప్పుడు కరోనా లేదు ఎందుకు రైతు బంధు పడలేదు అధికారంలోకి వస్తే ఇస్తానన్న 15వేలు పడలేదని, కనీసం కేసీఆర్ ఇచ్చే పది వేలు పడలేదని రైతులను



ఘోరంగా మోసం చేశారని అన్నారు.మహిళలకు 2500 అన్నడని బతుకమ్మ చీరెలకు 500 ఇస్తానీ ఎగ్గొట్టడని వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఇవ్వలేదని అన్నారు. ఓట్ల ముందు డిసెంబర్ 9 తారీఖు రుణమాఫీ అన్నడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తా అని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఈ రుణమాఫీ పైసలన్నా పడ్డయి అంటే బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం వల్లనే అని గుర్తు చేశారు.పింఛన్లు, రైతులకు బోనస్,రుణమాఫీ ,తులం బంగారం,,విద్యార్థులకు జాబ్స్ ,మహిళలకు 2500 అన్నీ దగానే అని తెలిపారు. రాహుల్ గాంధీ ఎక్కడున్నావు, ఆరు గ్యారెంటీల బాధ్యత నాది అని చెప్పిన సోనియా గాంధీ ఎక్కడ అని కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన ప్రజలలో చర్చలు నడుస్తున్నాయని రైతులు, యువత అందరికీ అర్థం అవుతుందని అన్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం కేసీఆర్ లేని లోటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అర్థం అవుతుందని రానున్న రోజుల్లో ఇంకా బలమైన ప్రతిపక్ష పాత్ర పోషించి హామీలు నేరవేరెవరకు గట్టిగా పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పురం ఆంజనేయులు, స్వామి గౌడ్, పురం అనిల్ పాల్గొన్నారు.

## పేదింటి వధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేత

- పేదలకు బాసటగా నిలవడం సంతోషంగా ఉంది
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడిక్యాల మమత ప్రభాకర్ గుప్త

**జయభేరి, ములుగు, నవంబర్ 16 :**

నిరుపేద కుటుంబ వధువు వివాహానికి పుస్తే మట్టలు, నూతన వస్త్రాలను అందించి బాసటగా నిలిచారు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడిక్యాల మమత ప్రభాకర్ గుప్త దంపతులు.మండల పరిధిలోని బహిళంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన కీర్తిశేషులు గొల్లపల్లి శ్యామల చంద్రయ్య దంపతుల కూతురు శృతి వివాహం నిశ్చయమైంది.

దీంతో ఆ వధువు నివాసానికి వెళ్లి ప్రభాకర్ గుప్త దంపతులు పుస్తె మెట్టలు,నూతన వస్త్రాలను అందించి మానవత్వాన్నిచాటి ఆదర్శంగా



నిలిచారు. పేదలైన నలుగురి కష్టాల్లో పాలుపంచుకోవడం సంతోషాన్నిస్తుందని దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో, పిల్లాపాపలతో వర్ధిల్లాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.

తల్లిదండ్రులు లేని వధువు వివాహంలో పాలుపంచుకుని తోడ్పాటుగా నిలిచినందుకు ప్రభాకర్ గుప్త దంపతులకు గ్రామస్తులు అభిందందించారు. ఈ కార్యక్రమంలో బబ్బురి శేఖర్ గౌడ్,మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఐలేష్ యాదవ్, కిరణ్ యాదవ్, భార్గవ్, కుమార్, శివ, హరిబాబు,స్వామి,అనీల్,కృష్ణ,బాలనరసింహ్మా, మల్లేష్ బాలయ్యతో పాటు తదితరులున్నారు.

## నోరు అదుపులో పెట్టుకో కేటీఆర్

- జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఫారూక్ జానీ

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 16 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం రోజు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఫారక్ జానీ మాట్లాడుతూ కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు



లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీలు అద్భుతంగా ఉన్నాయని వాటిని చూసి ఓర్వలేక పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఇలాంటి మాటలు మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని వారు చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని రాబోవు రోజుల్లో వారు చేసిన అక్రమాలు వెలుగులోకి వచ్చి వారు జైలు శిక్ష అనుభవించడం ఖాయమన్నారు. ఇంకొకసారి మా ముఖ్యమంత్రి పై ఎలాంటి తప్పుడు కూతలు చేస్తే సహించేది లేదని యూత్ కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి, అనిల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సల్మాన్, సమీర్, నందకుమార్, శ్రవణ్ రెడ్డి, సాయికుమార్, మహబూబ్, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## సిఎంఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవలు భేష్

- భాజపా మండల అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి

**జయభేరి, కుకునూర్పల్లి, నవంబర్ 16 :**

సీఎంఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు చిన్న కిష్టపూర్ గ్రామంలో 7 రోజులు పాటు గ్రామసర్వే, స్వచ్ భారత్, మెడికల్ క్యాంపు నిర్వహించి అవగాహన కల్పిస్తారని కుకునూరుపల్లి మండల బిజెపి అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా బిజెపి రాష్ట్ర నాయకులు దరం గురువారెడ్డి బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు నందకిషోర్ శర్మ ఆధ్వర్యంలో జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కిష్టపూర్ గ్రామ ప్రజల తరపున వాలంటీర్లకు, కాలేజీ యజమానియానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వారికి జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ రాజిరెడ్డి,బిజేపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, కుకునూర్ పల్లి మండల ప్రధాన ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్, కుకునూర్ పల్లి మండల కోశాదారి రమేశ్ మండల ఎక్సక్యూటివ్ మెంబర్ గణేష్, రెడ్డి సంఘం అద్యక్షుడు దుర్గరెడ్డి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్




**జయభేరి, గజ్వేల్, నవంబర్ 16 :**

కులాంతర వివాహం చేసుకున్న దళిత యువతి మైసని రేణుకది ఆత్మహత్య కాదని ఆమెను హత్య చేశారనే అనుమానం ఉన్నందున హత్య కేసుగా మార్చాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామిలు డిమాండ్ చేశారు. రేణుక మరణించిన సంఘటనపై డీబీఎఫ్ బృందం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, పోలీసులను కలిసి శనివారం వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ నేతలు పి.శంకర్, ఏగొండ స్వామి మాట్లాడుతూ.. రేణుక మరణాన్ని గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసిన ఆత్మహత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసును హత్య కేసుగా మార్చి సమగ్రంగా విచారణ చేయాలని, నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి చట్టం ప్రకారం న్యాయం చేయాలని కోరారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

- సర్వేలో తప్పొప్పులు లేకుండా చూడాలని సూచన




**జయభేరి, నవంబర్ 16:**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పొప్పులు లేకుండా చూడాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. శామీర్ పేట్ మండలంలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను శనివారం జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు. కుటుంబ వివరాల సేకరణలో ఏలాంటి తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలన్నారు. సేకరించిన ప్రొఫార్మాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు, ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తాసిల్దార్ యాదగిరి రెడ్డి, ఎంపిఓ వినూత్న పాల్గొన్నారు.

## విష్ణు శివాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు . అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



**జయభేరి, నవంబర్ 16:**

ఉద్దమర్రిలోని శ్రీ విష్ణు శ్రీ శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన గడ్డమిది శంకరయ్య గౌడ్ భాగ్యలక్ష్మి, ఆయన కుమారులు నరేష్‌గౌడ్, హరీష్‌గౌడ్, అదేవిధంగా శామీర్ పేట్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బూయ్య శ్రీనివాస్ గౌడ్ విజయలక్ష్మి దంపతులు, వారి కుమారులు కార్తీక్ గౌడ్, శరత్ గౌడ్ కుటుంబ సభ్యులు కలిసి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇక శ్రీ ముక్తేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ముత్తు గీతాంజలి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.



## ఆర్థిక సహాయం అందజేత

- మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 16 :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన నరిగే సత్తయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ శనివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు రాము,బాలస్వామి,మల్లేష్, జాంగిర్,జన్కయ్య తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు తో అధిక లాభాలు

- రైతు కిష్టరెడ్డి ఆయిల్ ఫామ్ సాగును పరిశీలిస్తున్న అధికారులు



**జయభేరి, వర్గల్, నవంబర్ 16 :**

ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సును ఆయిల్ సీడ్స్ జైంట్ సెక్రెటరీ అజిత్ కుమార్ సాహు, సిద్దిపేట్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో శనివారం సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలంలో శాకారం వద్ద ఆయిల్ ఫామ్ సాగు రైతు వేలూరు కృష్ణారెడ్డి పొలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులుకు ఆయిల్ ఫామ్ సాగు ద్వారా ఎంతో లాభం చేకూరుతుందని ఆయిల్ ఫామ్ సాగు నిర్వహణకు ప్రభుత్వం సబ్సిడీ అందివ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఇతర పంటలను పై ఆధారపడకుండా తక్కువ నీటితో పండే ఆయిల్ ఫామ్ పంటలను వేసుకొని ఎక్కువ లాభాలను గడించాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగు నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. రైతు వేలూరు కృష్ణారెడ్డి ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా బొప్పాయి పంటను వేసి మంచి లాభాలు గడించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులతో పాటు, ఆర్డీవో చంద్రకళ, తాసిల్దార్ బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఘనసన్మానం

- ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలు



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 16 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు బారు అరవింద్, గజ్వేల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి ఒక పెన్ను బహుమతిగా ఇచ్చి జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారు మాట్లాడారు ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు అని జర్నలిస్టుల సేవలు మరువలేనివి అని నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న జర్నలిస్టులకు చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండల పరిధిలోని కొండ భీమనపల్లి లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి పీ శ్రవణ్ కుమార్ శనివారం సందర్శించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారో,రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. ఎక్కడ కూడా తరుగు, కడ్తా పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో టాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తాము పండించిన వడ్లను 17% తేమ మించకుండా, తాళ్లు మట్టి పెళ్ళలు లేకుండా సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ,ఏ ఈ ఓ పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
- తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణ పరిధిలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి శ్రీII శేII కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని అఖిల భారత నిత్య అన్నదాన సత్రం, మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ తో కలిసి ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు.తెలంగాణ కోసం తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియాలి. విలువలకు కట్టుబడిన వ్యక్తిగా జీవితాంతం అదే విలువలతో బతికారని ఆయన సేవలను కొనియాడారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు కొండా లక్ష్మణ్ అండగా ఉన్నారనే విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 1952లో బాపూజీ రూపొందించిన 'సహకార సంఘాలు' దేశంలోనే ప్రప్రథమం కావడం విశేషం. చేనేత ఉత్పత్తుల క్రయ విక్రయాల కోసం 1952లో 'హైకో'ను ఏర్పాటు చేశారు. ఇతర వృత్తుల వారిని కూడా సహకార రంగ పరిధిలోకి తెచ్చారు. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం 'జలదృశ్యం' లోనే పురుడు పోసుకుంది. 1967,1973లో నల్గొండ జిల్లా భువనగిరి నుండి MLA గా ఎన్నికయ్యారు అని అన్నారు.

టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి ఇల్లు ఇచ్చి టీడీపీ పాలనలో ఇల్లును పోగుట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, అఖిల భారత సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, భద్రాచలం పద్మశాలి అన్నసత్రం అధ్యక్షులు బోసిక యాదగిరి, పద్మశాలి అధ్యక్షులు సిరందాస్ కృష్ణయ్య, కార్యదర్శి పగడిమర్రి రాఘు రాములు, కోశాధికారి పూలిజాల శ్రీనివాస్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, PACS చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు తిప్పర్తి రుక్మారెడ్డి,హన్మంతు వెంకటేష్ గౌడ్,చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు పులిపాటి నర్సింహా, వనం చంద్రమౌళి, ఎలె యాదయ్య, వనం జగదీష్, శ్రీనివాసులు, పున్న శైలజ, పుష్పాలత, ముసిని అంజన్, గాజుల ఆంజనేయులు, కౌన్సిలర్ లు పులిజాల లక్ష్మి శ్రీనివాస్, గాజుల మురళీ, పున్న అమరావతి శ్రీనివాస్, పున్న బోయన భూదేవి సైదులు, గడ్డం వెంకటయ్య, యువ నాయకులు సుభాష్ నాయక్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూములిచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇండ్లు

- టెక్స్ టైల్స్ పార్క్ కు భూములిచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- టెక్స్టైల్ పార్క్ రైతుల తరపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే
- ఆనందం వ్యక్తం చేస్తున్న టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులు

**జయభేరి, పరకాల, నవంబర్ 16:**



పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతుల కోరిక మేరకు 2024 జూన్ 29న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా టెక్స్టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అదేవిధంగా ఇల్లు మంజూరి చేయాలని తాను చేసిన విజ్ఞప్తి మేరకు శనివారం 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటికి ఐదు లక్షల రూపాయలతో 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం పట్ల గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పార్క్ పై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ రైతులను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వాలని అడిగినదే తడువుగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రైతులు ఆనందంతో ఉన్నారని అన్నారు. నవంబర్ 19న వరంగల్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులు ఇండ్ల పట్టాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు భూములు ఇచ్చిన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

- ఎదుగుదలను ఓర్వలేకే తప్పుడు ప్రకటనలు
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాళేశ్వరపు నర్సయ్య

**జయభేరి, పరకాల, నవంబర్ 16:**



శాయంపేట ప్రెస్ క్లబ్ లో అక్రమాలు జరిగాయని, భూ సమస్యలు పరిష్కరిస్తానని, దసరా పండుగ సందర్భంగా అధికారులను ఒత్తిడి చేసినట్లుగా వచ్చిన ఆరోపణలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ (ఆంధ్రప్రభ) చేసిన ఆరోపణలను నిరూపించాలని అన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామని 22 మంది సభ్యుల అభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. తదనంతరం ఓ విలేఖరి ప్రెస్ క్లబ్ కుర్చీలను తీసుకెళ్లడం, మరొక విలేఖరి ప్రెస్ క్లబ్ పేరుతో డబ్బులను వసూలు చేయడం ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చిన ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. ఈ విషయాల మీద ప్రశ్నిస్తే కొంతమంది విలేకరులు నాపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నా యొక్క ఎదుగుదలను ఓర్వలేక కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను జిల్లా స్థాయి నాయకులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. జర్నలిజానికి మచ్చ తెచ్చే విధంగా కొంతమంది విలేకరి మిత్రులు జర్నలిజాన్ని అబాసు పాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. అధ్యక్షుడి హోదాలో ఉన్న నేను ఏమైనా తప్పులు చేస్తే 22 మంది సభ్యులను సమావేశ పరిచి తప్పులను నిరూపణ చేసి వాటి ఆధారంగా అధ్యక్షున్ని తొలగించాలే తప్ప ఏక వాక్య తీర్మానంతో కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం సబబు కాదని అన్నారు. మండల ప్రజలు, అధికారులు గమనిస్తున్నారని అన్నారు. వారు చేసిన ఆరోపణలను నిరూపించాలని లేనియెడల బహిరంగ క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. లేదంటే వారి పైన పరువు నష్టం దావా వేయడం జరుగుతుందని తెలిపారు. చిల్లర మాటలు మానుకోవాలని జర్నలిజం వృత్తిని అగౌరవపరచడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న విషయాలను చర్చించడానికి జిల్లాస్థాయి నాయకులు త్వరలో రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వారి సమక్షంలోనే ఎవరు తప్పు చేశారనేది తేలిపోతుందని అన్నారు. ఈ సమావేశంలో గన్ను సంతోష్ కుమార్, చల్ల రాజిరెడ్డి, నాగభూషణం, గిరాబోయిన రాజు, కోడిమాల రాజేందర్, బంక ప్రవీణ్, బుచ్చిబాబు, జక్కుల కృష్ణ, మల్లికార్జున్, ఉప్పు నర్సయ్య, బలిజే వేణు, తుడుం రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు ఆర్టీసీ వారి శుభవార్త



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలాధారులకు ఆర్టీసీ బస్సులు బుక్ చేసుకుంటే ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు శనివారం దేవరకొండ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో గురుస్వాములతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శబరిమలకు బస్సులు బుక్ చేసుకున్న వారికి గత సంవత్సరం కిలోమీటర్ కు రూ.65 ఉండగా ఈ సంవత్సరం రూ.59 కి తగ్గించినట్లు తెలిపారు.

అదేవిధంగా టోల్ చార్జెస్ కూడా ఆర్టీసీ సంస్థ భరిస్తుందన్నారు. గత సంవత్సరం కన్నా మెరుగైన వసతులు,సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులను అయ్యప్ప స్వాములు బుక్ చేసుకొని సహకరించాలని కోరారు. పూర్తి వివరాలకు 7382833031, 7382833070 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఉద్యోగులు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## కవిత భేరి




### జర్నలిస్ట్ మిత్రులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు

అయినా స్వేచ్ఛ లేని జర్నలిస్ట్, ఉచిత సేవకు పర్మనెంట్, నాయకత్వము పెన్నులా, లేక పోతే, ఎవరి రాతయిన ఇంకులేని కలము అవుతది,ఒక్క ఆలోచన చిన్న ఇసుక రాయంత, జర్నలిస్టు వైపు చూసినా, ఎప్పటికి జర్నలిస్ట్ దేశానికి అవసరమే,జర్నలిస్ట్ కుటుంబాలకు,కూడా వెలుగు రావాలి కాదా, కాని గుడ్ల గూబలు యింటి ముందు గద్దెలమీద కూర్చొని విలేకరిని జూసి నవ్వ వట్టే, జర్నలిస్టులు, ఎదిరిచూసి, ఎదిరిచూసి, ఎవరికీ వారే విగ్రహాలయినారు, అవి కూడా ఒక్కొక్కటి రాలుతున్నాయి, అయినా, ఎవరూ, జర్నలిస్ట్ జీవితము అనే, తెల్ల పేపరు మీద, రాత రాయాలి, అప్పుడే స్వేచ్ఛ వచ్చినట్టు కాదా, దాట వేసే కాలువలకు ఏమి ఎరుక, కాలము లో పక్షులయి, తిరుగుతున్నారని, ఎదిరి చూపు కళ్ళు, రాళ్ళలా అయిపోయి, చూసి చూసి స్పర్శ కోల్పోయిన వారు ఎందరో, ఎంద రెందరో, అయినా, ముందుగా నిలుచున్న విలేకరి అందరికి కిరి కిరి ఆయె, తను రాసినదే అనుకుంటున్న జర్నలిస్ట్, కానీ తన మీద రాత రాసేవాళ్ళు ఉన్నారని తెలువక పాయే, ముసలి తనము ముద్దాడ వట్టే, అదే లోకము శరీరాన్ని కూడా గుడిసేలా తయారు చేసే...



శోభన్ బాబు
కవి
81062 61026

# ఆయుర్వేదం కేవలం వైద్య పద్ధతి కాదు

# ఇది మన జీవనశైలిని మార్చే మార్గం

- వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

ఆయుర్వేదం అంటే కేవలం వైద్య పద్ధతి కాదు, ఇది మన జీవనశైలిని మార్చే మార్గం అని బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఆయుర్వేద వైద్యం అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వేద స్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆసుపత్రి 4వ వార్షికోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ప్రారంభించారు.హెల్త్ క్యాంప్ లో జనరల్ మెడిసిన్స్, బీపి,మధుమేహం, ఆర్థోపెడిక్,కార్డియాలజీ, గ్యాస్ట్రో,ఎంటిరాలజీ, ఈ.ఎన్.టి పరీక్షలు మరియు 150మందికి 2000రూ. విలువ గల BMD(Bone Mineral Density Test) నిర్వహించి 200మందికి ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేసారు. బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరం ద్వారా పంచకర్మ ఆయుర్వేద వైద్య పద్ధతుల గురించి తెలుసుకోవచ్చు, ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలు పొందవచ్చు. ఆయుర్వేదం అనేది శరీరాన్ని, మనసును, ఆత్మను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. నిత్యం ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడి, లేదా శక్తి తగ్గుదల వంటి సమస్యలను తగ్గించి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు అవసరమైన ప్రత్యేకమైన చికిత్సలు, ఆయుర్వేదిక ఔషధాలు, మరియు జీవనశైలీ మార్పులు పొందగలుగుతారన్నారు.



కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. పురాతన భారతీయ ఆయుర్వేద వైద్య విధానాలు, అనేక దీర్ఘకాలిక రోగాలను సైతం, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నయం చేయగలవు. మన పూర్వీకులు వాడిన ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా, మనం ఆరోగ్యంగా ఉండవచ్చు.ఇలాంటి ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఇక్కడ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

డా. కే.అంజిరెడ్డి B.A.M.S మాట్లాడుతూ.. అనవసరంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకోవడం కంటే, ఆయుర్వేద వైద్యాన్ని అవలంబించడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. మన చుట్టూ ఉన్న అనేక రోగాల నుంచి ఉపశమనం పొందాలంటే, ఆయుర్వేద వైద్యాన్ని నమ్మండి. ఇది మనకు ఆరోగ్యంగా ఉండటానికి, ఆనందంగా జీవించటానికి సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి, హరిందర్ యాదవ్, రవీందర్ రెడ్డి,విజయ్,మధుసూదన్, మోహన్ రెడ్డి, రాజు,వేద హాస్పిటల్ చైర్మన్ కృష్ణ రెడ్డి వైద్యులు డా. జయచందర్, డా.ఎస్.అజయ్ దుర్గ ప్రసాద్, డా.బి.శివ, డా.విరాజిత, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## నకిలీ సైబర్ ఫెడ్స్ కొరియర్ ఫోన్ కాల్స్ తో అప్రమత్తంగా ఉండండి

**జయభేరి, పరవాడ:**

ఇటీవల కాలంలో నేరగాళ్లు ఫెడ్స్ కొరియర్ సర్విస్ పేరుతో ఫేక్ నెంబర్స్ తో ఫోన్ చేసి ఫెడ్స్ లో మీ పేరు మీద కొరియర్ బుక్ అయిందని అందులో వివిధ రకాల నిషేధిత వస్తువులు ఉన్నాయని చెప్పి మనల్ని భయభ్రాంతులకు గురిచేసి వారు చెప్పిన అకౌంట్లో డబ్బులు జమ చేయించుకొని మోసం చేస్తున్నారు. ఇటువంటి ఫోన్ కాల్స్ నమ్మి వారి యొక్క అకౌంటు కి డబ్బులు వేసి మోసపోవద్దని పోలీస్ శాఖ వారు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా బాధితులు ఉంటే సత్వరమే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సైబర్ నేరాలకు సంబందించిన పిర్యాదుల కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చెయ్యొచ్చు అని లేదా https://cybercrime.gov.in నందు పిర్యాదు కూడా చేయొచ్చు అని అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ వారు తెలియజేసారు.

## నేక్కల చిన్నాకు డ్వాక్రా గ్రూపు సభ్యులు ఆర్థిక సహాయం



**జయభేరి, పరవాడ:**

పరవాడ గ్రామం బొంకులదిబ్బకు చెందిన నూకాంబిక ఎస్.హెచ్.జి.సభ్యురాలైన నెక్కల లక్ష్మి భర్త దేముడు నాయుడుల కుమారుడు నెక్కల చిన్న, వయస్సు 22 కొంత కాలంగా గుండెకు సంబందించిన వ్యాధితో బాధపడుతున్నారు. చిన్నకు పరవాడ బొంకులదిబ్బకు చెందిన డ్వాక్రా వి.ఒ.ఎ.1 పోతల రమాదేవి, వి.ఒ.ఎ.5 బాణావతుల రమణమ్మల ఆధ్వర్యంలో గ్రూపులో ఉన్న 619 మంది డ్వాక్రా సభ్యులు కలిపి లక్షా నాలుగు వందల రూపాయలను ఎ.పి.ఎం.బి. రంగారావు, సి.సి.డి.విజయకుమారి విరాళంగా ఇవ్వడం జరిగింది. వి.ఒ.ఎ.లు మాట్లాడుతూ మా వి.ఒ.ఎ.ల ఆధ్వర్యంలో నడుస్తున్న నూకాంబిక ఎస్.హెచ్.జి. సభ్యురాలైన నెక్కల లక్ష్మి కుమారుడు ఆరోగ్య సమస్యతో బాధపడడంతో మా గ్రూపుల సభ్యులు అందరం కలిపి తలా కొంత మొత్తాన్ని ప్రోగు చేసి విరాళంగా ఇస్తున్నామని, ఆదివారం చిన్నాకు ఆపరేషన్ చేస్తుండడంతో తనకు ఎంతో కొంత సహాయంగా ఉంటుందని ఆశిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, సర్పంచ్ ఎస్ అప్పల నాయుడు, పైల రామచంద్ర రావు, పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు,పైల హరీష్,డ్వాక్రా గ్రూపుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కి ఆర్థిక సహాయం

- మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్



**జయభేరి, పరకాల, నవంబర్ 16:**

శనివారం పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం లోని పెంచికలపేట మాజీ సర్పంచ్ మందపెల్లి ప్రసాద్ తండ్రి మందపెల్లి రాజమల్లు ఇటీవల మరణించడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలమేరకు సర్పంచ్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని మండలపార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్ వెంట మండల నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీరో అవర్.. డ్రైవర్ లేని కారు



**జయభేరి, విజయవాడ, నవంబర్ 16:**

విపక్షం లేకపోవడమే.. ఏమోగానీ టీడీపీ సభ్యుడు కూన రవికుమార్ చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో చిన్నపాటి దుమారం రేపాయి. జీరో అవర్ సెషన్ డ్రైవర్ లేని కారులా ఉందన్నారు. తాము చెబుతున్న నియోజకవర్గాల సమస్యలు ఎవరు నోట్ చేసుకుంటున్నారో తెలీదన్నారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు జోక్యం చేసుకుని, మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. సభలో ఆ విధంగా సత్యాలు మాట్లాడడం తగదన్నారు. గతంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను నోట్ చేసుకున్నామని మంత్రి చెప్పేవారని, అదొక ఆనందంగా ఉండేదన్నారు రవికుమార్. ఇప్పుడు అదేమీ కనిపించలేదని, అందుకే సభ దృష్టికి తెచ్చినట్టు తెలిపారు. వెంటనే మంత్రి అచ్చెన్నాయుడు జోక్యం చేసుకున్నారు. రికార్డు చేసిన ప్రతీది తమ డిపార్టుమెంటుకి వస్తుందన్నారు. దానిపై ఎలాంటి యాక్షన్ తీసుకున్నామో సభ్యులకు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ విషయంలో ఎవరూ అనుమానం పడాల్సిన అవసరం లేదన్నారు. ఈలోగా స్పీకర్ జోక్యం చేసుకున్నారు.. రికార్డు ఎలాగూ అవుతుందని, ఎవరైనా మంత్రి నోట్ చేసుకుంటే బాగుంటుందన్నారు. సభ్యుడు ఆ చివరలో ఉన్నారని, ఇక్కడ ఏం జరుగుతుందో తెలీదన్నారు. ఆ తర్వాత తన ప్రసంగాన్ని కంటిన్యూ చేశారు రవికుమార్.



## హైదరాబాద్ ప్రజల చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 16:**

అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు చూపించిన చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 24 నియోజకవర్గాల్లో ఒక్క సీటు ఇతర పార్టీలకు ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీని గెలిపించడం గొప్ప విషయమని కేటీఆర్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.ఇవాళ హైదరాబాద్ ప్రజల చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో కొందరు మోసపోయారు. కానీ హైదరాబాద్ వాళ్లు మాత్రం మోసపోలేదు. కాంగ్రెసోళ్ల మాటలు, వ్యవహారం తెలుసు కాబట్టి.. 24 నియోజకవర్గాల్లో మీ చైతన్యాన్ని చూపించారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పశ్చాత్తప పడే రోజు వస్తది. రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలు మాత్రమే ఉంటాయి. మీరు గెలిపించిన ఎమ్మెల్యే రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నాడు తప్ప మీరు తప్పు చేయలేదు. మీరంతా పార్టీని వెన్నంటే ఉన్నారు. పార్టీలో ఇవాళ కార్తీక్ రెడ్డి పోరాట పటిమ ప్రదర్శిస్తున్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు.మీ అందరితో ప్రార్థన ఒక్కటే.. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరపున కొట్లాడి ప్రజల గుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకునే అరుదైన అవకాశం ఉంటుంది. ఆ అవకాశం కార్తీక్ రెడ్డికి వచ్చింది. ఎంత గట్టిగా ప్రజల్లోకి పోతే.. అంత మేలు జరుగుతుంది. కార్తీక్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టు వల్ల ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. దాదాపు ఐదారు వందల కుటుంబాలను కలిశాం. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా.. మాకు ఎవరు మేలు చేస్తారో ఎవరు చేయరో అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏండ్ల నుంచి ఇండ్లు కట్టుకున్నాం.. ఇప్పుడేమో కబ్జాదారులు అని అంటున్నారు. అన్ని ట్యాక్స్‌లు కడుతున్నాం. కట్టంగా కూడా ఇవాళ దొంగలు, ఆక్రమణదారులు అని బద్నాం చేస్తున్నారని వారు వాపోయారు. బంగారం లాంటి భూమిని విడిచిపెట్టి పోవాలని కాంగ్రెసోళ్లు బెదిరిస్తున్నారు. కోట్ల ఆస్తి మా పిల్లలకు ఉండిపోతది అనుకుంటే.. ఈ దుర్మార్గుడు ఇట్లా చేస్తాడని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారని కేటీఆర్ తెలిపారు.

## 3 సెకన్లకు 10 కోట్లా

**జయభేరి, చెన్నై, నవంబర్ 16:**

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ పై.. లేడీ సూపర్ స్టార్ నయనతార ఆరోపణలు చేస్తూ.. సుదీర్ఘ పోస్ట్ విడుదల చేసింది. ధనుష్ తనకు రూ.10 కోట్లకు లీగల్ నోటీసులు పంపడంపై మండిపడింది. "మీరు.. మీ తండ్రి, సోదరుడి సహాయంతో హీరో అయ్యారు. నేను నా రెక్కల కష్టంతోనే పైకి వచ్చాను. నా జీవితంపై నెట్ ఫ్లిక్ డాక్యుమెంటరీ తీస్తోంది. అందులో మీరు నిర్మించిన 'నానుమ్ రౌడీ దాన్' క్లిప్స్ వాడుకునేందుకు ఎన్ఓసి అడిగితే గత రెండు సంవత్సరాల నుంచి తిప్పించుకుంటున్నారు. 3 సెకండ్లకు రూ.10 కోట్లు కట్టాలా?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక నయనతార హీరో ధనుష్ పై మండిపడుతూ సంచలన ఆరోపణలు చేయడం ఇప్పుడు మరింత హాట్ టాపిక్ గా మారింది.

# మంచిర్యాల యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ లో ఏం జరుగుతోంది?

**జయభేరి, అదిలాబాద్, నవంబర్ 16:**

మంచిర్యాలలోని ప్రభుత్వ పశు సంరక్షణ కేంద్రంలో శునకాలు తిండి లేక ఆకలితో మరణించాయని ఈ మధ్య పత్రికల్లో వార్తలు వచ్చాయి. సమయానికి ఆహారం అందకే వాటి ప్రాణాలు పోయాయని అక్కడ పనిచేసిన కొందరు మాజీ ఉద్యోగులు ఆరోపించారు.

'అధికారుల అలసత్వంతో మంచిర్యాల పశు సంరక్షణ కేంద్రంలో పది రోజులుగా ఆకలితో అలమటించి 8 శునకాల ప్రాణాలు పోయాయి. మరో 12 శునకాలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ ఘటనకు కారణమైన వారి పట్ల చర్యలు తీసుకోవాలి' అని ఆయన డిమాండ్ చేశారు.అయితే, ఆ శునకాలు ఆకలితో చనిపోయాయనే వార్తలు అవాస్తవం అని అధికారులు, ఈ కేంద్ర నిర్వాహకులు అంటున్నారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆండాళమ్మ కాలనీలో మున్సిపాలిటీ నిధులతో నిర్మించిన పశు సంరక్షణ కేంద్రం 2024 ఏప్రిల్‌లో ప్రారంభమైంది. వీధి కుక్కల సంఖ్య నియంత్రణకు ఇక్కడ యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏబీసీ) నిర్వహిస్తున్నారు. దీని నిర్వహణ బాధ్యతను హైదరాబాద్‌కు చెందిన 'యానిమల్ వెల్ఫేర్ సొసైటీ' సంస్థకు అప్పగించారు.ఈ కేంద్రంలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిని వివిధ కారణాలతో ఈ సంస్థ ఇటీవల పని నుంచి తొలగించింది. ఆ తర్వాత ఇక్కడ తిండి లేక శునకాలు చనిపోయాయన్న వార్తలు వచ్చాయి.జనసంచారం అంతగా ఉండని ఒక గుట్ట ప్రాంతంలో ఈ కేంద్రం ఉంది. ఆ సమయంలో అక్కడ ఇద్దరు సిబ్బంది ఉన్నారు. కాసేపటికి నిర్వహణ సంస్థకు చెందిన వెటర్నరీ డాక్టర్‌తో పాటు సూపర్ వైజర్ అక్కడికి వచ్చారు. ఈ సెంటర్లో గతంలో పనిచేసిన మాజీ ఉద్యోగులు కొందరు కూడా అక్కడికి వచ్చారు.అక్కడి కెన్నెల్స్‌లో (శునకాలను ఉంచే ప్రదేశం) దాదాపు 20 వరకు శునకాలు ఉన్నాయి. వాటిలో కొన్నింటి ముందు ఆహారం, నీరు ఉంది. సెంటర్ లోపల ఆ రోజు లేదా అంతకుముందు రోజో అంతా శుభ్రం చేసినట్టుగా అనిపించింది.శునకాలను ఉంచిన కొన్నికెన్నెల్స్‌లో మలమూత్రాలు, ఆహారం, నీరు అంతా ఒకే దగ్గర కలిసి అపరిశుభ్ర వాతావరణం ఉంది.జీతాలివ్వకుండా వాచ్ మెన్, వంట మనిషి, ఇద్దరు వెటర్నరీ సహాయకులు, హెల్పర్ ఇలా మొత్తం ఐదుగురిని ఇటీవల తొలగించారని వారు చెప్పారు.పది రోజుల కిందట మమ్మల్ని ఉద్యోగం నుంచి తీసేశారు.



అప్పటి నుంచి శునకాలకు అన్నపానీయాలు లేవు. సెంటర్‌ను క్లీన్ చేయడం లేదు. ఈ మధ్య కాలంలో 15 శునకాలు చనిపోయాయి'' అని మాడెం మధుకర్ అన్నారు.''బియ్యం అయిపోయాయని ఫోన్ చేస్తే ఐదు రోజులకు గానీ డబ్బులు పంపలేదు.అప్పుడు సెంటర్లో సుమారు 70 శునకాలున్నాయి. వాటిని బంధించే వ్యక్తులే వాటికి వండి పెడతారని, వారే వాటికి మత్తు మందు ఇస్తూ, క్లీనింగ్ పనులు చేస్తారని నన్ను పని నుంచి తీసేశారు'' అని వాచ్‌మెన్‌గా పనిచేసిన కొమురయ్య చెప్పారు.


'ఈ రెండు మూడు రోజుల్లో ఏడు శునకాలు చనిపోయాయి. అంతకుముందు 15 వరకు చనిపోయాయి. వాటిని మేమే తీసుకువెళ్లి పారేశాం' అని ఆయన అన్నారు తిండి లేక శునకాలు చనిపోయాయనే వార్తలను మంచిర్యాల ఏబీసీ కేంద్రం నిర్వహణ బాధ్యతలను చూస్తున్న 'యానిమల్ వెల్ఫేర్ సొసైటీ' కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ ఖండించారు. నాలుగు శునకాలే చనిపోయాయని ఆయన అన్నారు.'అన్నం పెట్టక శునకాలు చనిపోయాయన్నది అవాస్తవం. చనిపోయిన నాలుగు శునకాలవి సహజ మరణం. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన, అవసరానికి మించి ఉన్న సిబ్బందిని తొలగించాం. సెంటర్లో సిబ్బంది లేరన్నది అవాస్తవం'' అని శ్రీనివాస్ అన్నారు.''గత మూడు నెలలుగా మున్సిపాలిటీ నుంచి రావాల్సిన సుమారు రూ. 8 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

అధికారులను అడిగితే సమగ్ర సర్వేలో ఉన్నాం, బడ్జెట్ లేదు వంటి కారణాలు చెబుతున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్స్ క్లియర్ కావాలి. అలా జరగడం లేదు. బిల్లులు వస్తేనే సప్లయర్స్, వర్కర్స్‌కు చెల్లింపులు సక్రమంగా జరుగుతాయి. ప్రస్తుతానికి కార్యకలాపాలు నిలిపివేశాం. ఇక్కడి శునకాలను మంచిర్యాల మున్సిపాలిటీ సిబ్బందికి అప్పగించాం. బిల్లులు వచ్చాక యథావిధిగా కేంద్రాన్ని కొనసాగిస్తాం'' అని అన్నారు డాక్టర్ శ్రీనివాస్.జిల్లా పరిధిలోని అన్ని మున్సిపాలిటీల నుంచి వచ్చే శునకాలకు ఈ కేంద్రంలో సర్జరీలు నిర్వహిస్తున్నాం. కేంద్రంలో ఆహారం అందుబాటులో ఉందని మా విచారణలో తేలింది'' అని ఆయన చెప్పారు. నిజానికి జంతు సంరక్షణ బాధ్యత ప్రభుత్వ ప్రాధాన్యత క్రమంలో లేదు. పశుసంవర్ధక శాఖలో సిబ్బంది కొరత ఉంది. జిల్లా స్థాయి బోర్డులు పనిచేయడం లేదు. తెలంగాణలో నిబద్ధత కలిగిన జంతు సంరక్షణ సంస్థల కొరత ఉంది. రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీల్లో (కార్పొరేషన్లను కలుపుకుని) కేవలం మూడు సంస్థలే పనిచేస్తున్నాయి. వాటిపై పర్యవేక్షణ కరువైంది'' అని మేడ్చల్ జిల్లా జంతు సంరక్షణ బోర్డ్ సభ్యులు, హైకోర్ట్ న్యాయవాది ఎన్. ప్రవళిక అన్నారు. ఏబీసీ సెంటర్‌లో కెన్నెల్, శిక్షణ పొందిన పశు వైద్యులు, ఆపరేషన్ థియేటర్, ఎలాంటి హానీ కలగకుండా శునకాలను బంధించి, తరలించేందుకు ప్రత్యేక వాహనం, శిక్షణ పొందిన సిబ్బంది, ఇతర సౌకర్యాలు ఉండాలి.కెన్నెల్‌లో గాలి, వెలుతురు ప్రసరణ ఉండాలి. వాటిని శుభ్రపరిచేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ ఉండాలి. ఒంటరిగా లేదా 3 నుంచి 5 శునకాలను కలిపి ఉంచొచ్చు. అయితే ప్రతి శునకానికి 3*4*6 పొడవు, వెడల్పు, ఎత్తు కొలతలో స్థలం ఉండాలి. జంతువులను ఈ సెంటర్లకు తెచ్చే ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్ 2023 వివరిస్తున్నాయి.కేంద్రానికి తెచ్చిన శునకాల మధ్య ఘర్షణ లేకుండా ఒక దఫాలో ఒకే ప్రాంతానికి సంబంధించిన శునకాలనే తేవాలి. ఆడ, మగలను వేర్వేరుగా ఉంచాలి. ఆరోగ్యంగా ఉన్న వాటికే ఆపరేషన్లు నిర్వహించాలి.

## ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజక్షన్ ఇస్తా..

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 16:**

ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇస్తా.. మీ అమ్మ నాన్నను చంపేస్తానంటూ ఓ యువకుడు యువతిని లైంగిక వేధింపులకు గురిచేశాడు. ఈ ఘటన హైదరాబాద్ లో చోటు చేసుకుంది. హైదరాబాద్ హయత్ నగర్ లో చెరుకుపల్లి విజయ్ అనే వ్యక్తికి ఇన్ స్టాగ్రామ్ లో ఓ అమ్మాయి పరిచయమైంది. ఆ విద్యార్థిని బీఎస్సీ నర్సింగ్ చదువుతుండగా ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. దీంతో ఆ యువతిని ప్రేమించాలని వేధింపులకు గురిచేయడంతో పోలీసులను ఆశ్రయించింది. ఇద్దరూ సరదాగా కలిసి ఉన్న సమయంలో దిగిన ఫోటోలను, వీడియోలను అందరికీ చూపిస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. అంతే కాకుండా తనను బలవంతంగా నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడని విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. చాలా సార్లు కాలేజీలో వెంటబడి కొట్టాడని, బంధువులు అందరికీ ఫోన్ చేస్తూ మీ బిడ్డని చంపుతా అని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. తన కుటుంబానికి ప్రాణహాని ఉందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.తమ ఇంటికి వచ్చి అడ్డుపడిన తన తండ్రి మీద దాడికి దిగాడని చెప్పింది. తనకు తెలిసిన కొంత మంది అమ్మాయిలను కూడా ఇలాగే బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని యువతి ఆరోపించింది. గతంలో కూడా నాగార్జునసాగర్ లో కంప్లైంట్ ఇవ్వగా అక్కడ కూడా కేసు అయ్యిందని పోలీసులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఆన్ లైన్ లో ఏర్పడిన పరిచయాలతో యువత ఇబ్బందుల్లో పడుతున్నారు. కొంతమంది మధ్య ఆ పరిచయాలు ప్రేమలు, అక్రమ సంబంధాలకు దారితీస్తున్నాయి. ఈ క్రమంలో గొడవలు జరిగి విడిపోవడం, కేసులు పెట్టుకోవడం వరకూ వెళుతున్నాయి. కాబట్టి పోలీసులు ఆన్ లైన్ పరిచయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువతకు సూచిస్తున్నారు.




# ఆత్మను తాకడమే..

మలైకా అరోరా.. స్టన్నింగ్ లుక్స్, డ్రెస్సింగ్ స్టయిల్, రిలేషన్‌షిప్ ఇలా ప్రతి విషయంలోనూ సెన్సేషన్‌కు కేరాఫ్‌గా కనిపిస్తుంది. ఈ బాలీవుడ్ హాట్ బ్యూటీ.. కొన్నిరోజులుగా నిత్యం వార్తల్లోనే నిలుస్తున్నది. ఆమె గురించి నెట్టింట నిత్యం ఏదో ఒక చర్చ జరుగుతూనే ఉంటుంది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో.. ఓ ఇంట్రెస్టింగ్ టాపిక్ గురించి పోస్ట్ పెట్టింది మలైకా. 'మీలో కలిగే ప్రతి సానుకూల ఆలోచన.. ఓ నిశ్శబ్ద ప్రార్థనే! అది మీ జీవితాన్ని మార్చేయగలదు. శుభోదయం!'.. అంటూ రాసుకొచ్చింది. మరో స్టోరీలో.. 'మీ హృదయాన్ని ఒక్క క్షణంపాటు తాకడమంటే.. ఒక ఆత్మను జీవితకాలంపాటు స్పృశించడమే..' అంటూ ఓ సందేశాత్మక పోస్ట్‌ను అభిమానులతో పంచుకున్నది. అంతకుముందే.. తన సినిమా ప్రమోషన్లలో భాగంగా, తాను నిజంగానే ఒంటరిగా ఉన్నానని చెప్పుకొచ్చాడు అర్జున్ కపూర్. మలైకాతో తాను విడిపోయినట్లు చెప్పకనే చెప్పాడు. ఈ మాటలను ఉద్దేశించే.. మలైకా ఈ పోస్ట్ పెట్టిందని బీటౌన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్‌లో ఐటమ్ సాంగ్స్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మలైకా.. సల్మాన్‌ఖాన్ సోదరుడు అర్బాజ్ ఖాన్‌ను 1998లో పెళ్లి చేసుకున్నది. వ్యక్తిగత కారణాల వల్ల 2017లో విడాకులు తీసుకున్నది. ఏడాది లోపే తనకంటే వయసులో చాలా చిన్నవాడైన అర్జున్ కపూర్‌తో డేటింగ్ మొదలుపెట్టింది. తాజాగా.. వీరిద్దరూ విడిపోయారంటూ సోషల్ మీడియాలో రచ్చ సాగుతున్నది.



# డాడీ డ్యూటీ సూపర్బ్..

బాలీవుడ్ జంట రణ్‌వీర్ సింగ్, దీపిక పదుకొణె ఇంట ఆనందాలు వెల్లివిరుస్తున్నాయి. కూతురు దువాసింగ్ వచ్చినప్పటి నుంచి తమ ఇంట సంతోషాలు అనంతంగా కొనసాగుతున్నాయని రణ్‌వీర్ పేర్కొన్నాడు. గత సెప్టెంబర్‌లో దువాసింగ్ జన్మించింది. కూతురుతో ఫస్ట్ ట్రిప్ వెళ్లొచ్చిన ఈ జంట నూతనోత్సాహంతో కనిపిస్తున్నది. కూతురు పుట్టినప్పటి నుంచి పితృత్వపు సెలవుల్లో ఉన్న రణ్‌వీర్ దాదాపు మూడు నెలల గ్యాప్ తర్వాత షూటింగ్స్‌లో పాల్గొంటున్నాడు. ఈ సందర్భంగా తండ్రిగా తనకు కలుగుతున్న ఫీలింగ్ గురించి ఇలా చెప్పుకొచ్చాడు. 'నా చిట్టితల్లి వచ్చాక మా జీవితం ఇంత అందంగా, ఆనందంగా ఉంటుందని అస్సలు ఊహించలేదు. దువాతో గడుపుతున్న క్షణాలు నా జీవితంలోనే అత్యంత విలువైనవి. డాడీ డ్యూటీ సూపర్‌గా ఉంది. నా కూతురు కండ్లలోకి చూస్తూ రోజులకు రోజులు గడిపేస్తున్నా! మీ అందరితో విడిపోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ తనదైన శైలిలో పుత్రికోత్సాహాన్ని పంచుకున్నాడు రణ్‌వీర్. ఇక ఇటీవల రణ్‌వీర్, దీపికా కలిసి నటించిన మల్టీస్టారర్ 'సింగం 3' బాక్సాఫీస్ దగ్గర యావరేజ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ప్రతిష్ఠాత్మక చిత్రం 'డాన్ 3' షూటింగ్ కోసం రణ్‌వీర్ సిద్ధమవుతున్నాడు. సెట్స్ మీదున్న ఈ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ కానుంది. డాన్, డాన్ 2లో షారుక్ ఖాన్ పోషించిన పాత్రలో రణ్‌వీర్ కనిపించనున్నాడు. అతనికి జోడీగా కియారా అద్వాణీ నటించనుంది.





# రాజాసాబ్ రీమిక్స్ హంగామా

అప్పుడెప్పుడో కెరీర్ తొలినాళ్లలో 'అడవిరాముడు' అనే సినిమా చేశారు ప్రభాస్. ఆ సినిమాలో మహానటుడు ఎన్టీఆర్ క్లాసిక్ "అడవి రాముడు'లోని 'ఆరేసుకోబోయి పారేసుకున్నాను..' పాటను రీమిక్స్ చేశారు. పాట హిట్ అయ్యిందికానీ.. సినిమా పెద్దగా ఆడలేదు. ఆ తర్వాత మళ్లీ ప్రభాస్ రీమిక్స్‌ల జోలికి పోలేదు. మళ్లీ ఇన్నాళ్లకు ఆయన రీమిక్స్‌లో నర్తించనున్నట్టు తాజా సమాచారం. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమాలో ఈ రీమిక్స్ ఉంటుందని తెలుస్తున్నది. ఇంతకీ అది ఏ పాట? అనే విషయానికొస్తే.. సాధారణంగా ప్రభాస్ సినిమాలో రీమిక్స్ సాంగ్ అంటే.. ఆయన పెదనాన్న కృష్ణంరాజు సినిమాల్లోని ఏదోఒక హిట్ సాంగ్ అయ్యుంటుందని అందరూ భావిస్తారు. అయితే.. దర్శకుడు మారుతి ఆలోచన అందుకు భిన్నంగా ఉంది. తెలుగు పాటల జోలికి పోకుండా.. హిందీ హిట్ సాంగ్‌ని ఆయన రీమిక్స్ చేయబోతున్నారట. సంజయ్‌దత్ హీరోగా 1994లో వచ్చిన 'ఇన్సాఫ్ అప్నే లాహూ సే' సినిమాలోని 'హవా హవా..' సాంగ్ అప్పట్లో ఓ ఊపు ఊపేసింది. ఇప్పుడు 'రాజా సాబ్' కోసం ఆ పాటనే రీమిక్స్ చేయబోతున్నారట మారుతి. మరో విషయం ఏంటంటే.. ఈ సినిమాలో సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పాట రీమిక్స్ చేయడానికి అది కూడా ఓ కారణం అయ్యుండొచ్చు. ఒకవేళ ఆయన కూడా ఈ పాటలో ఉంటారేమో!?.



# శివన్న విశ్వరూపం

కన్నడ అగ్రహీరో శివరాజ్‌కుమార్ నటించిన 'భైరతి రణగల్' చిత్రం శాండల్‌వుడ్ రికార్డులన్నీ తిరగరాసే పనిలో ఉంది. శుక్రవారం విడుదలైన ఈ సినిమా అద్భుతమైన టాక్‌తో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. శివరాజ్‌కుమార్ 'మఫ్తీ'కి ప్రీక్వెల్‌గా నర్తన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గీతా పిక్చర్స్ పతాకంపై గీతా శివరాజ్‌కుమార్ నిర్మించిన ఈ చిత్రం త్వరలో తెలుగులో గ్రాండ్ రిలీజ్ కానుంది. శివరాజ్‌కుమార్ నట విశ్వరూపం ఈ సినిమా అని మేకర్స్ చెబుతున్నారు. నానా పటేకర్, రాహుల్ బోస్, రుక్మిణి వసంత్, అవినాష్, యోగిబాబు, దేవరాజ్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ఐ.నవీన్‌కుమార్, సంగీతం: రవి బస్రూర్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com